**టీ ఫ్లైట్**

మరో అత్యాధునిక, సూపర్ సోనిక్ అల్ట్రా హైస్పీడ్ ట్రైన్‌ను అభివృద్ధి చేసినట్లు చైనా పరిశోధకులు మార్చి 1న వెల్లడించారు. ఆకృతిలో రైలును పోలి, వేగంలో విమానానికి తీసిపోని ఈ రైలుకు 'టీ ఫ్లైట్'గా పేరు పెట్టారు. దీనికి చక్రాలు ఉండవు. ఎలక్ట్రోమాగ్నెటిక్ శక్తితో ట్రాక్‌పై గాలిలో తేలియాడుతూ నడుస్తుంది. దీంతో పట్టాలు, చక్రాల మధ్య ఘర్షణ అనే సమస్యే ఉండకపోవడంతో లక్షిత వేగాన్ని రైలు సులభంగా అందుకుంటుంది.

# కౌశల్ భారత్-కుశల్ భారత్ ఏ పథకం నినాదం?

1. స్టేట్‌మెంట్స్
ఎ. పేదరికం ఒక సామాజిక, ఆర్థిక, రాజకీయ సమస్య
బి. భారతదేశంలో బ్రిటిష్ వలస పాలన కాలంలో మొదటిసారిగా దాదాభాయ్ నౌరోజీ పావర్టీ అండ్ అన్‌బ్రిటిష్ రూల్ ఇన్ ఇండియా గ్రంథంలో దేశంలోని పేదరికాన్ని అంచనా వేశాడు
సి. స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో దండేకర్, నీలకంఠ రథ్ మొదటిసారి పేదరికాన్ని అంచనా వేశారు
సరైన సమాధానాన్ని గుర్తించండి?
1) ఎ సరైనది, బి, సి తప్పు
2) ఎ, బి సరైనవి, సి తప్పు
3) ఎ, బి తప్పు, సి సరైనది
4) ఎ తప్పు, బి, సి సరైనది

2. భారతదేశంలో పేదరిక నిష్పత్తిని హెడ్ కౌంట్ ద్వారా లెక్కించే పద్ధతిని, పేదరిక రేఖను ప్రతిపాదించిన ఆర్థిక శాస్త్రవేత్తలు?
1) సురేష్ టెండూల్కర్, జేఎం కీన్స్
2) ఏఎం దండేకర్, ఎన్ రథ్
3) మహలనోబిస్, అమర్త్యసేన్
4) సురేష్ టెండూల్కర్, రంగరాజన్

3. భారతదేశంలో పేదరిక గ్రామాలను ఎక్కువగా కలిగి ఉన్న రాష్ట్రం?
1) ఉత్తరప్రదేశ్ 2) ఛత్తీస్‌గఢ్
3) మధ్యప్రదేశ్ 4) ఒడిశా

4. పేదరికం అనే సముద్రంలో మనం ఒక్కరం ఒక దీవిలో సంతోషంగా జీవించలేం అని పేర్కొన్నవారు?
1) అమర్త్యసేన్ 2) రంగరాజన్
3) అంబేద్కర్
4) ఎంఎస్ స్వామినాథన్

5. పేదరిక వర్గంలోని అధిక ఆదాయం కలిగిన వారి నుంచి తక్కువ ఆదాయం కలిగిన వారికి ఆదాయ బదిలీ జరగడం వల్ల కలిగే సాంఘిక లాభాలను వివరించడంతో పాటు పేదవారి ఆదాయాల్లో ఉండే అసమానతలను భారంగా (Weight) తీసుకొని, ఆ అసమానతల ఆధారంగా వారిని శ్రేణీకరించడం కోసం రూపొందించిన సూచీ?
1) హెడ్ కౌంట్ రేషియో ఇండెక్స్
2) సేన్స్ పేదరిక సూచీ
3) మహలనోబిస్ పేదరిక సూచీ
4) పావర్టీ కౌంట్ రేషియో ఇండెక్స్

6. 1944లో రూపొందించిన బాంబే ప్లాన్ పేదరిక రేఖను నిర్ధారించడానికి ఎంత తలసరి వార్షిక వ్యయాన్ని పరిగణనలోకి తీసుకొన్నది?
1) రూ.75 2) రూ.85
3) రూ.95 4) రూ.115

7. వనరుల అల్ప వినియోగిత, నిరుద్యోగం, జనాభా విస్ఫోటనం అల్ప మూలధన సంచయనం సృష్టించే ప్రభావాల వల్ల ఆర్థికాభివృద్ధి రేటు తక్కువగా ఉంటుంది. ఈ భావనను ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్త రాజ్ కృష్ణ వ్యంగ్యంగా ఏమని పేర్కొన్నాడు?
1) ఇండియన్ వృద్ధిరేటు
2) హిందూ వృద్ధిరేటు
3) అర్బన్ వృద్ధిరేటు
4) వల్నరబుల్

8. స్టేట్‌మెంట్స్
ఎ. పేదరికాన్ని కొలిచే ఒక ప్రత్యామ్నాయ మార్గంగా ప్రపంచ బ్యాంక్ పేదరిక అంతర సూచికను రూపొందించింది
బి. ప్రపంచ బ్యాంక్ ప్రకారం అంతర్జాతీయ పేదరిక రేఖ 2011 అంతర్జాతీయ ధరల వద్ద రోజుకు 1.90 డాలర్లు. ఈ నిర్వచనం 2015 నుంచి అమల్లోకి వచ్చింది
సరైన సమాధానాన్ని గుర్తించండి?
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి సరైనవి 4) ఎ, బి తప్పు

9. 2005, సెప్టెంబర్ 7న రూపొందించిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి ఆధారమైన అంశం?
1) గుజరాత్ ప్రభుత్వం 1963లో ప్రవేశపెట్టిన ఉపాధి హామీ చట్టం
2) ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం 1965లో ప్రవేశ పెట్టి 1975లో చట్టంగా మార్చిన ఉపాధి హామీ పథకం
3) మహారాష్ట్ర ప్రభుత్వం 1965లో ప్రవేశపెట్టి 1979లో చట్టంగా రూపొందించిన ఉపాధి హామీ పథకం
4) కేరళ ప్రభుత్వం 1970లో ప్రవేశపెట్టి 1980లో చట్టంగా రూపొందించిన ఉపాధి హామీ పథకం

10. సాంకేతిక విజ్ఞాన రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఉపాధి రంగంలో నూతన నైపుణ్యాల ఆవశ్యకత పెరుగుతూ వస్తున్న క్రమంలో శ్రామికులకు




నైపుణ్య శిక్షణను అందించే లక్ష్యంతో ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంతో 2008, జూలై 31న కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంస్థ?
1) జాతీయ ఉపాధి కల్పన సంస్థ
2) జాతీయ నైపుణ్య సంస్థ
3) జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ
4) జాతీయ ప్రగతి సంస్థ

11. సాపేక్ష పేదరికాన్ని లెక్కించడానికి దోహదపడే గిని ఇండెక్స్ ఆధారంగా నిర్మించిన లారెంజ్ వక్రరేఖలో గిని సూచిక విలువ 1కి దగ్గరగా ఉండటం దేన్ని సూచిస్తుంది?
1) ఆదాయ అసమానతలు తక్కువ
2) ఆదాయ అసమానతలు ఎక్కువ
3) సామాజిక అసమానతలు తక్కువ
4) సామాజిక అసమానతలు ఎక్కువ

12. 1976లో జెనీవాలో జరిగిన వరల్డ్ ఎంప్లాయ్‌మెంట్ కాన్ఫరెన్స్‌లో కనీస అవసరాల దృక్పథాన్ని నిర్వచించిన అంతర్జాతీయ సంస్థ?
1) ఐక్యరాజ్యసమితి
2) అంతర్జాతీయ కార్మిక సంస్థ
3) అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ
4) యూఎన్‌డీపీ

13. మానవాభివృద్ధి సూచీలో ముందు వరుసలో ఉన్న ఫిన్లాండ్ వంటి దేశాల్లో ప్రభుత్వాలు నేరుగా పేదలకు ప్రయోజనాలను అందించేందుకు అమలు చేస్తున్న ఏ విధానాన్ని భారతదేశంలో కూడా అమలు చేయాలని అరవింద్ సుబ్రమణ్యన్ ప్రతిపాదించారు?
1) సార్వత్రిక కనీస ఆదాయం (Universal Basic Income)
2) సార్వత్రిక ఆదాయం (Universal Income)
3) సార్వత్రిక ఆర్థిక మద్దతు (Universal Economic Support)
4) సార్వత్రిక ఉపాధి కల్పన (Universal Employment)

14. కింది కమిటీలు, సంవత్సరాలను జతపర్చండి?

| | |
|---|---|
| ఎ. రంగరాజన్ కమిటీ | 1. 2009 |
| బి. సక్సేనా కమిటీ | 2. 2005 |
| సి. సురేష్ టెండూల్కర్ కమిటీ | 3. 2010 |
| డి. ఎన్ఆర్ హాషీం కమిటీ | 4. 2012 |

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-4, బి-3, సి-1, డి-2
3) ఎ-4, బి-1, సి-2, డి-3
4) ఎ-2, బి-4, సి-3, డి-1

15. ప్రతి సంవత్సరం అక్టోబర్‌లో వెలువడే ప్రపంచ ఆకలి సూచీ స్కేలులో 0 నుంచి 100 విలువ ఆధారంగా ఆయా దేశాల ఆకలి సమస్య తీవ్రతను ర్యాంకింగ్ రూపంలో వెల్లడిస్తున్నారు. ఈ స్కేలులో 100 విలువ గల దేశం?
1) ఆకలిలేని దేశం
2) అత్యంత ఆకలిగల దేశం
3) ఆకలి సమస్యను అధిగమించిన దేశం
4) పైవేవీకావు

16. కింది పథకాలు, సంవత్సరాలను జతపర్చండి?

| | |
|---|---|
| ఎ. 20 సూత్రాల కార్యక్రమం | 1. 2000 |
| బి. అంత్యోదయ అన్న యోజన | 2. 2008 |
| సి. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం | 3. 1975 |
| డి. గ్రామీణ జీవనోపాధుల మిషన్ | 4. 2011 |

1) ఎ-4, బి-3, సి-2, డి-1
2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-3, బి-4, సి-1, డి-2
4) ఎ-3, బి-1, సి-2, డి-4

17. స్టేట్‌మెంట్స్.
ఎ. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ అంత్యోదయ యోజన న్యూఢిల్లీ, చండీగఢ్ రాష్ట్రాల్లో అమల్లో లేదు
బి. నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్ (2011), దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన (2014) పథకాలను విలీనం చేసి 2015లో దీన్‌దయాళ్ ఉపాధ్యాయ అంత్యోదయ యోజన పథకాన్ని ప్రారంభించారు
సరైన సమాధానాన్ని గుర్తించండి?
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి సరైనవి
4) ఎ, బి తప్పు

18. పేదరిక రేఖకు దిగువన ఉన్న పేదలందరికీ 2020 నాటికి గృహాల నిర్మాణానికి ఉద్దేశించిన అందరికి ఇండ్లు అనే నినాదంతో 2016లో ప్రారంభించిన కేంద్ర ప్రభుత్వ పథకం?
1) ఇందిరాగాంధీ ఆవాస్ యోజన
2) ప్రధాన మంత్రి ఆవాస్ యోజన
3) గరీభీ ఆవాస్ యోజన
4) ప్రధాన మంత్రి ఘర్ సాత్ పరియోజన

19. కొన్ని గ్రామాల సముదాయాన్ని ఒక క్లస్టర్‌గా మూడు దశల్లో దేశంలో ఉన్న మొత్తం గ్రామాలను 300 క్లస్టర్లుగా విభజించి 2016లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పథకం?
1) శ్యాంప్రసాద్ ముఖర్జీ నేషనల్ రూర్బన్ మిషన్
2) శ్యాంప్రసాద్ ముఖర్జీ నేషనల్ అర్బన్ మిషన్
3) శ్యాంప్రసాద్ ముఖర్జీ నేషనల్ రూరల్ మిషన్
4) అజీవక గ్రామీణ్ ఎక్స్‌ప్రెస్ యోజన

20. 2015లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ప్రధాన మంత్రి ముద్రా యోజన ద్వారా సూక్ష్మతరహా పరిశ్రమలను స్థాపించుకునే వారికి అందించే రుణ సదుపాయం?
1) రూ.10 లక్షలు
2) రూ. 15 లక్షలు
3) రూ.20 లక్షలు
4) రూ.25 లక్షలు

21. ప్రధాన మంత్రి కల్యాణ్ బీమా యోజన పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
1) 2018 2) 2019
3) 2020 4) 2021

22. కౌశల్ భారత్-కుశల్ భారత్ నినాదంతో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పథకం?
1) స్వచ్ఛ భారత్ అభియాన్
2) స్కిల్ ఇండియా
3) డిజిటల్ ఇండియా
4) పోషణ్ అభియాన్

23. ఎన్ఎస్ఎస్‌వో, నీతి ఆయోగ్ నిరుద్యోగాన్ని అంచనావేయడానికి పరిగణనలోకి తీసుకుంటున్న నిరుద్యోగిత రకం?
1) రోజువారీ స్థితి నిరుద్యోగిత
2) వారం వారీ స్థితి నిరుద్యోగిత
3) సాధారణ స్థితి నిరుద్యోగిత
4) గ్రామీణ స్థితి నిరుద్యోగిత

24. ఒక వ్యక్తి పని చేసే గంటలను (సమయం) ప్రామాణికంగా తీసుకొని నిరుద్యోగాన్ని అంచనావేసిన కమిటీ?
1) దంత్‌వాలా కమిటీ
2) భగవతీ కమిటీ
3) రాబిన్‌సన్ కమిటీ
4) ఆర్థర్ లెవీస్ కమిటీ

25. 2022 నాటికి 100 మిలియన్ల మంది కార్మికులకు అదనపు ఉపాధిని కల్పించే లక్ష్యంతో 2011లో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన పాలసీ?
1) నేషనల్ మాన్యుఫ్యాక్చరింగ్ పాలసీ
2) నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ పాలసీ
3) నేషనల్ ఎంప్లాయ్‌మెంట్ పాలసీ
4) నేషనల్ పాలసీ ఫర్ అన్ ఎంప్లాయ్‌మెంట్

26. నేషనల్ కెరీర్ స్కీమ్‌ను ఎప్పుడు ప్రారంభించారు?
1) 2015 2) 2016
3) 2017 4) 2018

27. నేషనల్ పాలసీ ఫర్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంట్రప్రెన్యూర్‌షిప్‌ను రూపొందించిన సంవత్సరం?
1) 2011 2) 2013
3) 2014 4) 2015

28. మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంట్రప్రెన్యూర్‌షిప్‌ను ఏర్పాటు చేసిన సంవత్సరం?
1) 2014 2) 2015
3) 2020 4) 2022

29. కింది ప్రణాళికలు, ప్రాధాన్యం ఇచ్చిన అంశాలను జతపర్చండి?

| | |
|---|---|
| ఎ. 12వ ప్రణాళిక | 1. నిరుద్యోగ నిర్మూలన |
| బి. 11వ ప్రణాళిక | 2. 50 మిలియన్ల మందికి నైపుణ్య రంగంలో, 50 మిలియన్ల మందికి వ్యవసాయ రంగంలో ఉపాధిని కల్పించడం |
| సి. 8వ ప్రణాళిక | 3. ఉపాధి కల్పన |
| డి. 6వ ప్రణాళిక | 4. 7 కోట్ల మందికి ఉపాధి కల్పన |

1) ఎ-2, బి-4, సి-3, డి-1 2) ఎ-3, బి-2, సి-1, డి-4
3) ఎ-4, బి-1, సి-2, డి-3 4) ఎ-1, బి-3, సి-4, డి-2

30. పేదరిక నిర్మూలన, నిరుద్యోగ నిర్మూలన, ఆర్థిక, ప్రాంతీయ అసమానతల తగ్గింపు, సమ్మిళిత సుస్థిరాభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చిన ప్రణాళిక?
1) 8వ ప్రణాళిక
2) 9వ ప్రణాళిక
3) 10వ ప్రణాళిక
4) 12వ ప్రణాళిక

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-4, | 2-2, | 3-2, | 4-4, |
| 5-2, | 6-1, | 7-2, | 8-3, |
| 9-3, | 10-3, | 11-2, | 12-2, |
| 13-1, | 14-3, | 15-2, | 16-4, |
| 17-3, | 18-2, | 19-1, | 20-1, |
| 21-3, | 22-2, | 23-1, | 24-2, |
| 25-1, | 26-1, | 27-4, | 28-1, |
| 29-1, | 30-4. | | |

**నూతనకంటి వెంకట్**
పోటీ పరీక్షల నిపుణులు
ఆర్గనైజింగ్ సెక్రటరీ
గ్రూప్-1 అధికారుల సంఘం
9849186827

